ట్రిపుల్ ఐటీకి లింగరాజుపాలెం హైస్కూల్ విద్యార్థిని

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి మంచి మార్కులు సాధించిన విద్యార్థిని ఐఐఐటి శ్రీకాకుళం కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. గీత తెలిపారు .స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లోనే 576 మార్కులతో గొంతిన పల్లవి అనే విద్యార్థిని పాఠశాల ప్రథమ స్థానం వచ్చిందన్నారు .దీంతో ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఐఐఐటి కి దరఖాస్తు చేసుకోగా శ్రీకాకుళం విద్యాలయానికి ఎంపిక అవడం జరిగింది .అంతేకాకుండా ఈ పాఠశాల నుంచి ఇటీవల జరిగిన పాలిటెక్నిక్ లో పదిమంది విద్యార్థులు సీట్లు సాధించినట్లు వెల్లడించారు. పాఠశాల యాజమాన్యం కమిటీ ,గ్రామ పెద్దలు ,ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

పాఠశాలకు సొంత నిధులతో సామాగ్రి అందజేత

విశాలాంధ్ర - పాయకరావుపేట: మండలంలోని వెంకటనగరం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వర్తిస్తున్న డి. ప్రసూనాంభ సొంత నిధులు రూ.15 వేలతో విద్యార్థులకు అవసరమగు నోటుపుస్తకాలు, విద్యా సామాగ్రి మండల విద్యాశాఖ అధికారి కే.ఎన్. గాంధీ చేతుల మీదుగా అందజేశారు. ఈ

సందర్భంగా ఉపాధ్యాయురాలని ఘనంగా సన్మానించారు. అంతేకాక ఈ ఏడాది 20 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల నుండి వెంకటనగరం ప్రాథమిక పాఠశాలలో చేరుటకు కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దొర, అపర్ణ, హరికృష్ణ పాల్గొన్నారు.

అదాని జల విద్యుత్ ప్రాజెక్టుల సామర్థ్యం పెంపుతో ముప్పు

సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు

విశాలాంధ్ర - అనకాపల్లి: అనకాపల్లి జిల్లా, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో అదాని గ్రీన్ ఎనర్జీ కంపెనీ నిర్మించబోయే రెండు పంపుడ్ స్టోరేజీ పవర్ ప్రాజెక్టుల సామర్థ్యాన్ని పెంచుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఆమోదముద్ర వేశారని సీపీఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెదకోట వద్ద 1000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 1800 మెగావాట్లకు, రైవాడ పంపుడ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుంచి 900 మెగావాట్లకు పెంచాలని గ్రీన్ ఎనర్జీ కంపెనీ కోరిందని, అదాని కంపెనీ కోరిందే తడవగా ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రకంగా ప్రాజెక్టు కెపాసిటీ పెంచుకుంటూ వెళ్లిన కారణంగా, ప్రాజెక్టు చుట్టూ ఉన్న గిరిజన గ్రామాలు చాలా వరకు తరలించవలసి ఉంటుందని, అలాగే రైవాడ రిజర్వాయరులో నీటిని జల విద్యుత్ ప్రాజెక్టు వాడడం వల్ల క్రింద ప్రాంతాల్లో ఉన్నటువంటి రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. కావున అటు గిరిజనులకు ఇటు రైతులకు తీవ్రంగా నష్టం జరుగు తుందని, కాబట్టి ఈ జల విద్యుత్ ప్రాజెక్టును తక్షణం ఆపివేయాలని డిమాండ్ చేశారు.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ అఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్‌లో శ్రీ ప్రకాష్ విద్యార్థికి 434వ ర్యాంక్

విశాలాంధ్ర - పాయకరావుపేట: ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫలితాలలో స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థకు చెందిన విద్యార్థి జి.సాయి అనీష్ ఆల్ ఇండియా లెవెల్లో 434 వ ర్యాంకు సాధించినట్లు విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సిహెచ్. విజయ్ ప్రకాష్ తెలిపారు. తమ కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు అన్ని పోటి పరీక్షలకు కోచింగ్ ఇవ్వడం ద్వారా ఈ ర్యాంకు సాధించాడని కళాశాల ప్రిన్సిపల్ వి.వి.ఎస్.ఎస్. భానుమూర్తి తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యా సంస్థల అధినేత సిహెచ్.వి.కె. నరసింహారావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

ధర్తీ అబ జాన్ భగీరధి అభియాన్‌పై అవగాహన

విశాలాంధ్ర - నక్కపల్లి: మండలంలో బుధవారం చీడిక గ్రామంలో ధర్తీ అబ్ జన్ భగీరధి అభియాన్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో దెందుకూరి సీతారామరాజు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్రాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పై అవగాహన కల్పించారు. ఈ మేరకు అంగన్వాడి మెడికల్ వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పై గ్రామస్తులకు వివరించారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎస్సీ మహిళ కళాశాల వసతి గృహం ఏర్పాటు చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్

విశాలాంధ్ర - అనకాపల్లి: జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మౌలిక సదుపాయాల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించి మెనూ సక్రమంగా అమలు చేయాలని, జిల్లా కేంద్రంగా నూతన మహిళా కళాశాల వసతి గృహమును ఏర్పాటు చెయ్యాలని బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామనాధంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో ఉన్న సమ స్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని చాలావరకు గతంలో శిథిలావస్థలో ఉన్న వసతి గృహాలను స్లాబులను పడగొట్టి తాత్కాలికంగా రేకుల షెడ్ ముస్తాబు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కేవలం జిల్లాలో మాత్రమే ఈ రకంగా రేకుల షెడ్లు వేసి తాత్కాలిక పరిష్కారం చూపిస్తున్నారని, ఇది సరైనది కాదని పూర్తిస్థాయిలో శిథిలావస్థలో ఉన్న వాటిని రేకుల షెడ్ కాకుండా స్లాబ్లు వెయ్యాలని అదేవిధంగా జిల్లా కేంద్రంగా మహిళ వసతిగృహం లేకపోవడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థులు జిల్లా కేంద్రంలో చదువుకోవడానికి వసతి లేక మళ్లీ ఇంటిదారి పడుతున్నారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో విద్యా ర్థులు చదువుకే దూరమయ్యే ప్రమాదం ఉంది కాబట్టి తక్షణమే జిల్లా కేంద్రంగా నూతన సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహమును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-దేవరాపల్లి: మండలంలో దేవరాపల్లి,వేచలం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా దే సందర్భంగా దేవరాపల్లి 2 సచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శి షేక్ మీరా బీ, వేచలం మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎన్.అప్పలనసర్మ ఆధ్వర్యంలో

అవగాహన సదస్సులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మీరా మాట్లాడుతూ స్టూడెంట్స్‌కు డ్రగ్స్ వినియోగించడం వల్ల కలిగే శారీరక మానసిక అనారోగ్యాలు, దుష్ప్రభావాలపై అవగహన కల్పించటం జరిగిందన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రాములమ్మ,అంగన్వాడీ సిబ్బంది మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర - చీడికాడ: నేటి నుండి వచ్చే నెల 10 వరకు గొర్రెలు మేకలకు ఉచితముగా నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని చీడికాడ పశువైద్యాధికారిణి కెవియస్ రాఘవమ్మా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మందులు వేయటం వలన మూగజీవాలు అనారోగ్యం బారిన పడకుండా వుంటాయన్నారు.

చైన్ స్నాచింగ్ కేసులో నిందితుడు అరెస్ట్

విశాలాంధ్ర - అనకాపల్లి: కశింకోట మండలంలోని కొత్త అచ్చెర్ల గ్రామంలో జరిగిన చైన్ స్నాచింగ్ సంఘటనను కశింకోట పోలీస్‌లు త్వరితగతిన ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేశారని డీఎస్పీ ఎం.శ్రావణి తెలిపారు. బుధవారం డీఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. ఈనెల 16న సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఇంటి ముందు గడ్డి కోస్తున్న ఓ మహిళ మెడలో ఉన్న బంగారు తాడును గుర్తించిన ఓ యువకుడు, ఆమెతో రాజాం వెళ్ళే దారి గురించి అడిగినట్టు నటించి, ఆమెతో మాటలు కలిపి, తర్వాత బైక్‌ను ఆన్‌లో ఉంచి ఆ మహిళ ను కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారం తాడును లాక్కొని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కశింకోట సీఐ ఏ. స్వామి నాయుడు కేసు నమోదు చేసి, విచారణ ప్రారంభించారు. సీఐ పర్యవేక్షణలో ఎస్సై కె.లక్ష్మణ్ రావు, ఎస్సై పి.మనోజ్ కుమార్, కానిస్టేబుళ్లు డీ.గోపి, శ్రీనివాస్, మహేష్, మూర్తి ఆధ్వర్యంలో ు సాంకేతిక ఆధారాలు, సీసీ టీవీ ఫుటేజ్, నిఘా సమాచారంతో నిందితుడిని గుర్తించి పట్టుకున్నారని తెలిపారు. నిందితుడు సత్యవరం గ్రామం, పాయకరావుపేట మండలానికి చెందిన శీలం కార్తీక్ అని తెలిపారు. ఇతడు ప్రైవేట్ ఉద్యోగం మానేసి బెట్టింగ్ వ్యసనంతో అప్పుల్లో కూరుకుపోయిన నేపథ్యంలో, డబ్బు కోసం ఈ దొంగతనానికి పాల్పడ్డట్టు విచారణలో అంగీకరించాడని దొంగిలించిన బంగారు తాడు అమ్మేందుకు విశాఖపట్నం వెళు న్న సమయంలో బుధవారం బయ్యవరం వద్ద నిఘా ఉంచిన పోలీసు బృందం అతన్ని అరెస్ట్ చేసి, చోరీకి ఉపయోగించిన బైక్ , బంగారు తాడు స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన కశింకోట పోలీస్ బృందాన్ని డీఎస్పీ ఎం.శ్రావణి అభినందించారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 70 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్‌బిఐ చైర్మన్ శ్రీనివాస శెట్టి పిలుపు మేరకు 70 వేల యూనిట్లు రక్త సేకరణలో భాగంగా స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనకాపల్లి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ మహాపాత్ర, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ రీజనల్ సెక్రటరీ పైల ప్రసాదరావులు ముఖ్య అతిధులుగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని

ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు బలిరెడ్డి అప్పారావు, టిడిపి నేత బోకం సత్యనారాయణ మండల అధ్యక్షుడు కర్రి కనకరాజు సంఘీభావం తెలిపారు. జనసేన నేతలు బలిరెడ్డి అప్పారావు, కర్రి కనకరాజు, వర్రి పూర్ణ చంద్రరావు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం బ్రాంచ్ మేనేజర్ డి రాజశేఖర్, మురళి,కళ్యాణ్, రమేష్, జనసేన నేతలు పల్లి మంగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పంటల నిర్వహణపై అవగాహన

విశాలాంధ్ర -రాంబిల్లి: మండలంలో రాజకోడూరు, హరిపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ ఆర్ ఎస్ అనకాపల్లి సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ రవిబాబు వరి,సజ్జలు, నువ్వుల పంటల నిర్వహణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత వరి విత్తనాల లభ్యత గురించి తెలియజేసి, ప్రకృతి వ్యవసాయంలో పి ఎమ్ డి ఎస్ కిట్లను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలోవి హెచ్ ఎ కిషోర్, ఎంపిఈఓ రామారావు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా మాధవి లత

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని వడ్డాది ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిగా కే.మాధవి లత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ వైద్యాధికారిగా పనిచేసిన శకుంతల దేవరాపల్లి మండలం వేచలంకి బదిలీ అయ్యారు. బుధవారం వడ్డాది నూతన వైద్యాధికారి మాధవి లత బాధ్యతలు స్వీకరిస్తూ వడ్డాది పిహెచ్సి పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

ఎల్.పొన్నవోలు గ్రామంలో విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - వి. మాడుగుల: మాడుగుల మండలంలో ఎల్.పొన్నవోలు గ్రామ సచివాలయంలో బుధవారం రైతులకు విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలను అందిస్తుందని దీనిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు యన్నంశెట్టి సత్యారావు, గ్రామ శాఖ కార్యదర్శి గండిపడాల సంతోష్, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కేమిశెట్టి గణేష్, ఈశ్వరరావు, ఆర్టికల్చర్ శ్రీను పాల్గొన్నారు.

విత్తన శుద్ధితో తెగులు బెడద తగ్గుముఖం

విశాలాంధ్ర - యస్.రాయవరం: విత్తనాలు శుద్ధి చేయడం వల్ల తెగులు బెడద తగ్గుతాదని మండల వ్యవసాయ శాఖ అధికారి డి.సౌజన్య అన్నారు. బుధవారం మండలంలో గుడివాడ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...వరి విత్తనాలు వేసే ముందు విత్తనాలు మొలక కట్టడం విత్తనం శుద్ధి చేయడం

ముఖ్యమైన భాగం అన్నారు. వరి పంటకు బీమా ఇతను శుద్ధి చేసే విధానాన్ని యూరిస్తూ కిలో వరి విత్తనాలకు 8 గ్రాముల సూడోమోనాస్ కలిపి ఎనిమిది నుంచి 12 గంటలు ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దూళి శ్రీనుబాబు, మాజీ సర్పంచ్ నల్లపరాజు వెంకట్రాజు, ఉద్యాన నాయకులు శ్రీధర్ పాల్గొన్నారు.

గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ

విశాలాంధ్ర - వి.మాడుగుల: ఈ నెల 26 నుంచి మాడుగుల మండలంలోని అన్ని గ్రామాలలోని గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల నివారణ మందులు పంపిణీ చేయనున్నట్లు మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టినాయుడు తెలిపారు. జులై 10వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. కావున గొర్రెలు, మేకలు పెంపకందార్లు తమ గ్రామ రైతు సేవా కేంద్రంలోని పశుసంవర్ధక సహాయకులను సంప్రదించాలని వివరించారు.

సంపద తయారీ కేంద్రాలను పరిశీలించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర - సబ్బవరం: మండలంలోని అసకపల్లి,ఆరిపాక పంచాయతీలలో సంపద తయారీ కేంద్రాలను జడ్పీ సీఈఓ వి.నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తను ఇంటింటికి వెళ్లి కలెక్షన్ చేసి చెత్త నుండి వర్మీ కంపోస్టు తయారు చేసుకుని దానిని సేంద్రియ ఎరువులుగా వినియోగించుకోవాలన్నారు. దీనిపై ఆయా పంచాయతీల కార్యదర్శిలు శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ,ఈఓ ఆర్ డి చైతన్య, సర్పంచ్ కర్రి నర్సింగరావు,ఆయా పంచాయితీల కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఏపీ ఆర్డీసీ చైర్మన్ ప్రగడ

విశాలాంధ్ర - అచ్యుతాపురం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, ప్రగడ తులసిరావు అమరావతి సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. యలమంచిలి నియోజకవర్గ సమస్యలను, స్థానిక సెజ్‌లో గల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి యలమంచిలి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కలెక్టర్‌ను కలిసిన జీవీఎంసీ కమిషనర్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కేతన్ గార్గ్ బుధవారం ఉదయం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా జీవీఎంసీకి సంబంధించి కార్యకలాపాలు, జీ.వీ.ఎం.సీ. పరిధిలోగల అనకాపల్లి మున్సిపాలిటీకి సంబందించిన పరిపాలన పరమైన అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు.

1247 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర - పాయకరావుపేట: యానాంకు చెందిన 1247 అక్రమ మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పాయకరావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సి.ఐ. జి.శ్రీనివాసు తెలిపారు. మండలంలో సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా కేశవరం గ్రామ సమీపంలో 96 మద్యం సీసాలతో ఇద్దరు వ్యక్తులను అదుపులో తీసుకొని విచారణ చేసామన్నారు. వీరిలో ఒక వ్యక్తి కాకినాడ జిల్లా గొల్లప్రోలు, తాటిపర్తి గ్రామానికి, మరొక వ్యక్తి తుని మండలం, రామకృష్ణ కాలనీ వ్యక్తిగా గుర్తించామన్నారు. తాటిపర్తి గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద ఇంకా మద్యం నిల్వ ఉన్నట్లు తెలుసుకొని చేబ్రోలు గ్రామానికి వెళ్లి అక్కడ ఒక గదిలో నిల్వ ఉంచిన 1150 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి మరో ఇద్దరు వ్యక్తులకు సంబంధం ఉన్నట్లు గుర్తించామన్నారు.

ఒకరు యానాంకు చెందిన వ్యక్తిగా, మరొకరు అనకాపల్లి జిల్లా చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు. చేబ్రోలు కు చెందిన వ్యక్తి వివిధ ప్రాంతాలకు అక్రమ మద్యాన్ని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేయడంతో పాటు రెండు ద్విచక్ర వాహనాలు, రెండు సెల్ ఫోన్లు, 1247 మద్యం సీసాలు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో కానిస్టేబుల్ నాగ శంకర్రావు, జగన్నాథం, నాగ ప్రసాద్, దుర్గాప్రసాద్ సహకరించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ జి.శ్రీనివాసు తెలిపారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన లక్ష్మీపురం విద్యార్థులు

విశాలాంధ్ర - చోడవరం: మండలంలోని లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2024-25 లో పదవ తరగతి చదివిన నలుగురు విద్యార్థులు ఐఐటి కు ఎంపికైనట్లు హెచ్.ఎం. వి ఏసుదాసు బుధవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. విద్య రంగంలో దూసుకువెళ్తూ మంచి ఫలితాలను ఇస్తూ ప్రతియేటా ఐఐటి సీట్లను సాధిస్తున్నట్లు హెచ్.ఎం తెలిపారు. ఐఐటి సాధించిన విద్యార్థుల్లో జనపరెడ్డి హేమ లత(587) ఐఐటి నూజివీడు, జొన్నాడ యశ్వశ్రీ (581) నూజివీడు, వీర మల్ల గుణ శ్రీ కీర్తి(577) శ్రీకాకుళం, పాతాలం హర్ష వర్ధన్ 577) శ్రీకాకుళం నందు సీట్లు సాదించారు. ఐఐటీలో ఎంపికైన విద్యార్థులను అభినందించిన వారిలో ఉపాధ్యాయులు, లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ సిరిశోళ్ల విజయ కమల గంగాభవాని గణపతి, ఉప సర్పంచ్ ఎస్.ఆది గణపతి నాయుడు, స్కూల్ కమిటీ చైర్మన్ బి. నర్సింగరావు, మాజీ సర్పంచ్ సిరిశోళ్ల సత్యారావు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

ప్రధాన కూడళ్లలో సోలార్ లైట్ల ఏర్పాటు

విశాలాంధ్ర - నర్సీపట్నం: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలతో నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య కూడళ్లలో సోలార్ లైట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. సోలార్ లైట్లు కరెంట్ లేదన్న పరిస్థితుల్లో కూడా వెలుగునిస్తాయని, ప్రజలకు రాత్రి సమయంలో భద్రత కల్పించేందుకు వీటిని అమర్చనున్నారు. ఈ క్రమంలో అబీద్ సెంటర్, శ్రీ కన్య సెంటర్, బొడ్డేపల్లి, ఐదు రోడ్ల జంక్షన్, ప్రభుత్వ ఆసుపత్రి, పోలీస్ స్టేషన్, బలిఘట్టం తదితర అవసరమైన ప్రాంతాల్లో మరియు పరిసర ప్రాంతాల్లో మొత్తం సుమారు 50 సోలార్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. బుధవారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర, ఏఈ

రవి ఆధ్వర్యంలో ఫిలిప్స్ కంపెనీకి చెందిన 4000 లూమెన్స్ సామర్థ్యం గల 25 వాట్ల సోలార్ లైట్ల నమూనాను గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు పరిశీలించారు. ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ఈ పనులు త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని స్పీకర్ ఆదేశించారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

విశాలాంధ్ర - నక్కపల్లి: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీలలో మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ నుంచి బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులకు స్థానిక హై స్కూల్ ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు. దీనిలో భాగంగా పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడిగా సుదీర్ఘకాలం పనిచేసిన చోడిశెట్టి సత్యనారాయణ, గణిత ఉపాధ్యాయుడు కె.చిన్నారావు, హిందీ ఉపాధ్యాయురాలు ఏ.శ్రీదేవిలను స్థానిక గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సమక్షంలో పాఠశాలల పనివేళల అనంతరం బుధవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను పలువురు కొనియాడారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్ జయశ్రీ మాట్లాడుతూ చిత్త శుద్ధితో విధులు నిర్వహించిన వారికి ప్రజల మన్ననలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వి ఎస్ ఆచార్యులు, ఎస్.పాల్గుణరావు, ఏ. వి. ఎల్ .ఎన్. కుమారి ,వి.పద్మావతి, రమేష్ బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మరణించిన కుటుంబాలకు పియంజెజెబివై ఇన్సూరెన్స్ చెక్కులు

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని బుచ్చియ్యపేట గ్రామానికి చెందిన పప్పల నూకరత్నం, శెట్టి బోయిన మోహన్ రావు, కొత్తపల్లి గ్రామానికి చెందిన, బుదిరెడ్డి బాబురావు, ఇటీవల మరణించడంతో వాళ్ల కుటుంబ సభ్యులకు బుధవారం ఒక్కొక్క కుటుంబానికి పియంజెజెబివై ఇన్సూరెన్స్ రెండు లక్షలు చొప్పున చెక్కులు అంద జేశారు. అలాగే కొత్తపల్లి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కశింకోట కౌన్సిలర్లు ఆర్.వాణి, ఎ.గిరీష్, సిహె చ్. మహేష్ ఆర్థిక అక్షరాస్యత ఇన్సూరెన్స్‌పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. మరణించిన కుటుంబ సభ్యులు మాట్లా డుతూ ఎపిజివిబి బ్యాంకు వారు లబ్ధిదారులుకు, తెలియకుండానే భీమా పెట్టడంతో, మా కుటుం బానికి ఆర్థిక సహాయం అందించారని బ్యాంకు మేనేజర్ కవితకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఎస్.ఎస్.టీ ఆర్థిక అక్షరా స్యత కేంద్రం ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.ఆంజనేయులుకి, ప్రాజెక్ట్ మేనేజర్ వి.అశోక్ కుమార్‌కి కౌన్సిలర్లు ఆర్.వాణి, ఎ.గిరీష్, సిహె చ్. మహేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

జూనియర్ ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్లో భీమరశెట్టి శ్రావ్య శ్రీ ప్రతిభ

విశాలాంధ్ర - యస్ .రాయవరం : జూనియర్ అండర్ 13 విభాగంలో ఇంటర్నేషనల్ చెస్ టోర్నమెంట్ లో భీమరశెట్టి శ్రావ్య శ్రీ ప్రథమ స్థానం సాధించారు .జూన్ 16 నుంచి 24 వరకు మహారాష్ట్ర రాజధాని ముంబైలో ఆరియన్ ప్రో ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ జూనియర్ చెస్ పోటీలు జరిగాయి . ఐదు దేశాల నుంచి 141 మంది క్రీడాకారులు హాజరవడం జరిగింది. అందులోనే గురజాడ విద్యానికేతంలో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎస్ .రాయవరం గ్రామానికి చెందిన భీమరశెట్టి శ్రావ్య శ్రీ జూనియర్ బాలికల విభాగంలో మొదటి స్థానం సాధించారు . నిర్వాహకులు ట్రోఫీతో పాటు 40,000 నగదును అందజేయడం జరిగింది. ఇంటర్నేషనల్ స్థాయిలో జూనియర్ విభాగంలోని ప్రథమ స్థానం రావడం కుటుంబ సభ్యులు విద్యార్థులు అభినందనీయం అన్నారు.

శ్రీ దుర్గాలమ్మ తల్లి ఆలయం వార్షికోత్సవానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర- సబ్బవరం: మండల కేంద్రంలోని సబ్బవరం మేజర్ పంచాయతీ గ్రామ దేవత శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం చేసి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈనెల 26వ తేదీ నుండి 27వ తేదీ వరకు అమ్మవారి ఆలయం వార్షికోత్సవానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల నుంచి 27వ తేదీ శుక్రవారం వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు అమ్మవారికి పంచామృతములతో అభిషేకం జరిపించబడును తదనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అమ్మవారి గుడి వద్ద అన్నసంతర్పణ జరుగునని తెలిపారు. భక్తులందరూ విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించి తరించవలసిందిగా ఉత్సవ కమిటీ నిర్వాహకులు కోరారు.

27 నుంచి శ్రీజగన్నాథ స్వామి రథయాత్ర

విశాలాంధ్ర - అనకాపల్లి: గవరపాలెం అగ్రిమరిచెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్రా బలభద్ర సమీప జగన్నాథ్ స్వామివారి దేవస్థానంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 27 నుండి వచ్చే నెల 6 వరకు వరకు స్వామివారు రథయాత్ర మహోత్సవాలు కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ ఈవో బి మురళీకృష్ణ తెలియజేశారు. ఈనెల 26 గురువారం రాత్రి ఆలయ మండపంలో శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణం జరుగుతుందని వారు తెలియజేశారు. శుక్రవారం ఉదయం ఆలయ వద్ద నుండి జగన్నాథ స్వామి ప్రత్యేక పూజలు చేసి రథయాత్ర ప్రారంభమవుతుందని, ఈ రథయాత్రలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని రథయాత్ర ప్రారంభిస్తారని వారు తెలియజేశారు. రథయాత్ర గవరపాలెం ఆలయం వద్ద నుండి బయలుదేరి పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు గూడ్స్ రోడ్డు వద్ద ఉన్న ఇంద్రజుమ్మహాలుకు చేరుకుంటుంది. పది రోజులు స్వామివారు దశావతారముల అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. సాయంత్రం వేళ ధార్మికప్రవచనాలు,భక్తి సంగీతం కార్యక్రమాలు ఉంటాయని వారు తెలియజేశారు. వచ్చే నెల 6 తేదీన ఆదివారం తిరుగురథయాత్ర సందర్భముగా ఇంద్రజుమ్మ హాలు వద్ద భారీ అన్న సమారాధన నిర్వహిస్తామని వారు తెలియజేశారు.

కరపత్రం ఆవిష్కరించిన రామ్కీ

అనకాపల్లి గవరపాలెం అగ్రి చెట్టు వద్ద కొలువైన శ్రీ సుభద్ర బలభద్ర సమేత జగన్నాథ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 27 శుక్రవారం తొలి రథయాత్ర సందర్భంగా బుధవారం ఆలయ మండపంలో నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ భీమర శెట్టి రామకృష్ణ(రాంకి) కరపత్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆలయాన్ని పరిశీలించారు. ముందుగా స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ ఏడాది రథయాత్రలో ఎన్నడు లేని విధంగా పులి వేషాలు పొడుగుకాళ్ళ మనుషులు, తీన్మార్, కాంగో డప్పులు, 40 మంది మహిళలు తో సేవా గరిడి, తప్పెడుగుళ్ళు,చిడతలు భోజనాలు, భారీ మందుగుండుతో వైభవంగా రథయాత్ర జరుగుతుందని ఉత్సవకమిటీ చైర్మన్ తెలియజేశారు.దేవాలయం అంత పరిశీలించి పలు సూచనలు చేశారు, ఆలయ

ఉత్సవ కమిటీ చైర్మన్ దాడి బుజ్జి, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి మురళీకృష్ణ అభివృద్ధి పనులను ఆయన తెలియజేశారు. గలిగోపురం తో పాటు గుడి అంతా పెయింటింగ్ వేయించి, లైటింగ్ వేశామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ. తొలి రథయాత్ర, నవరాత్రులు ఆలయానికి వచ్చే భక్తులకు, తిరువూరు రథయాత్రలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్తలు. బుద్ధ ఆదిలక్ష్మి, యల్లబిల్లి ధనలక్ష్మి, కాండ్రేగుల మహాలక్ష్మి, పేకేటి తులసి, భగాతా కోటేశ్వరరావు, యండపల్లి చంద్రశేఖర్, మంగళపల్లి వివి సుబ్రహ్మణ్యం,బోడ్డేడ వెంకట చలపతిరావు, కోటమ నాయకులు తదితరులు పాల్గొన్నారు

పర్యాటక మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో హెూటల్ మేనేజ్ మెంట్ కోర్సులు

జిల్లా పర్యాటక శాఖ అధికారి కె. మనోరమ

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: తిరుపతి కేంద్రంలోని భారత పర్యాటక శాఖ , ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలచే సంయుక్తంగా నిర్వహించబడుతున్న "స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ , అప్లైడ్ న్యూట్రిషియన్ నందు 2025-26 సంవత్సరమునకు సంబందించి హెూటల్ మేనేజ్మెంట్ కోర్సులకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక శాఖ అధికారి కె. మనోరమ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. బి.యస్.సి (హెచ్ హెచ్.ఎ) 3 సంవత్సరాల డిగ్రీ కోర్సుకు ఇంటర్-40% పైబడి మార్కులు వచ్చిన వారి నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కోర్సులో ఎఫ్ బి ప్రొడక్షన్, ఎఫ్ బి సర్వీస్, ఫ్రంట్ ఆఫీస్ హౌస్ కీపింగ్ నేర్పించి 4నెలలు ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్స్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తామని తెలిపారు. క్రాఫ్ట్ కోర్స్ ఇన్ ఫుడ్ ప్రొడక్షన్ పెటిసరి (సిసి ఎఫ్ పి పి) కోర్సుకు యస్.యస్.సి. పాసైన వారి నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈ కోర్సులో ఒక సంవత్సరము పాటు దేశ విదేశాల వంటకములు నేర్పించి 6నెలలు ప్రముఖ ఫైవ ఫైవ్ స్టార్ హెూటల్స్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇస్తామని తెలిపారు. సర్టిఫికేట్ కోర్స్ ఇన్ ఫుడ్ బేవరేజ్ సర్వీస్ (సీసీ ఎఫ్ బి ఎస్) కోర్సుకు యస్.యస్.సి పాసైన వారి నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఈ కోర్సులో ఐదు నెలల పాటు రెస్టారెంట్ , బార్ సర్వీస్ నేర్పించి 1 నెల ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటల్స్లో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇప్పిస్తామని తెలిపారు. కోర్సులకు వయో పరిమితి లేదని ఈ కోర్సులు పూర్తి అయిన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ హెూటళ్ళు, ప్రముఖ ఫైవ్ స్టార్ హెూటళ్ళ లలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు.బ్యాంక్ లోన్ సదుపాయం ,బాల, బాలికలకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం కూడా ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ కోర్సులలు ధరఖాస్తులు ఇతర ఏదైనా సమాచారం కొరకు సెల్ నెం. 9701343846, 9100558006 9700440604. అనే నెంబర్లను సంప్రదించాలని, వెబ్ సైట్ www.sihmtpt.org ద్వారా అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని, పూరించిన ధరఖాస్తులను జులై 04 వ తేదీ లోపు స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మేనేజ్ మెంట్ క్యాటరింగ్ టెక్నాలజి , అప్లైడ్ న్యూట్రిషియన్ తిరుపతి చిరునామాకు పంపించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి కె .మనోరమ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు అయ్యన్న అభినందన

విశాలాంధ్ర - నర్సీపట్నం: ట్రిపుల్ ఐటీలో ఎంపికైన నర్సీపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి చదువుకున్న మొత్తం 21 మంది పదవ తరగతి విద్యార్థులు ప్రతిభ కనబర్చుతూ ట్రిపుల్ ఐటీ లో ప్రవేశానికి అర్హత సాధించడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో జన్మించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని

అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఈ విద్యార్థులు, కృషి చేస్తే ఏ శిఖరానికైనా చేరుకోవచ్చని నిరూపించారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు మరింత ఉన్నత చదువులు పూర్తి చేసి దేశానికి సేవ చేయాలని ఆశిస్తూ, ట్రిపుల్ ఐటీలో అర్హత పొందిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

దేవిపురంలో వారహీ నవరాత్రులకు ముస్తాబు

విశాలాంధ్ర -సబ్బవరం: మండలంలోని దేవీపురం శ్రీ సహస్రాక్షి రాజరాజేశ్వరీ దేవి పీఠంలో ఈనెల 26వ తేదీ నుండి జూలై నాలుగో తేదీ వరకు ఆషాఢ శుద్ధ పాడ్యమి నుండి శుద్ధ నవమి వరకు శ్రీ లలితాంబిక అమ్మవారియొక్క దండినీ శక్తి అయిన శ్రీ వారాహీ మాతకు వారాహీ నవరాత్రి ఉత్సవాలు జరిపించుటకు ముస్తాబు చేసినట్లు గురుమాత శ్రీమతి అన్నపూర్ణమ్మ తెలిపారు.ఈనెల 26న గురువారం ఉదయం 7 గంటల కు గోమాత సేవతో నవరాత్రి పూజలు ప్రారంభం అవుతాయని తెలిపారు. అలాగే ప్రతిరోజూ అమ్మవారి ఉత్సవ మూర్తికి ఉదయం 9 గంటల నుండి క్షీరాభిషేకం, కుంకుమ పూజలు, సాయంత్రం 6 గంటల నుండి వారాహీ హెూమాలు జరుగుతాయని తెలిపారు. శ్రీ వారాహి మాత ను ఈ నవరాత్రులలో కొలవడం వలన దీర్ఘకాలిక రుగ్మతలు తగ్గుముఖం పట్టి సర్వ జనులకు సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుంది. అంతేగాక శత్రు వుల బారినుండి మనలను కాపాడుతుంది అని

శ్రీమతి అన్నపూర్ణమ్మ తెలియ జేశారు.ప్రతి సాయంత్రం 6 గంటల నుండి శ్రీ వరాహి హెూమం జరుగుతుందని తెలిపారు.భక్తులందరికీ మధ్యాహ్నం ఉచిత అన్నదాన సౌకర్యం కలిగించామని నిర్వాహకులు తెలియ జేశారు.

రైతులు నీటి తీరువా పన్నులు చెల్లించాలి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని వివిధ గ్రామాల చెరువు ఆయకట్టు ద్వారా వ్యవసాయం చేస్తున్న రైతులు నీటి తీరువా పన్ను చెల్లించాలని బుచ్చయ్యపేట తహశీల్దార్ ఎం.లక్ష్మి బుధవారం విజ్ఞప్తి చేశారు. పెదపూడి, తురకలపూడి, చిన్న అప్పన్నపాలెం, ఆర్.భీమవరం, పోలేపల్లి, పెదపూడి అగ్రహారం, మంగళాపురం, గంటి కొర్లం, విజయరామరాజుపేట, వడ్డాది రైతులు నీటి తీరువా చెల్లించాల్సి ఉందన్నారు. డిమాండ్ నోటీసులు అందుకునే రైతులు స్థానిక సచివాలయంలో నగదు కట్టాలని కోరారు.

మెప్మా ఆర్పీలకు ట్యాబ్లు పంపిణీ

విశాలాంధ్ర, నర్సీపట్నం: నర్సీపట్నం పట్టణంలో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడే విధంగా మెప్మా సంస్థ ముఖ్యమైన అడుగులు వేస్తోంది. మేప్మా మిషన్ డైరెక్టర్ తేజ్ భరత్ గారు ఇచ్చిన ఆదేశాల మేరకు, మహిళాకాశం యాప్ ద్వారా సంఘాల సమాచారం, బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి వ్యాపారాల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేయడం కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా మేప్మాలో పనిచేస్తున్న ఆర్పీలకు, ఇతర సిబ్బందికి ప్రభుత్వ విభాగం నుండి 60 గాలక్సీ టాబ్లెట్లు అందించబడ్డాయి. బుధవారం నాడు నర్సీపట్నం స్పీకర్ క్యాంప్

కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ టాబ్స్ను గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ గారి సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - యలమంచిలి: 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు యలమంచిలి పట్నం వ్యవసాయ కనెక్షన్లు, జలాల వీధి, కోత యెర్రవరం, సోమలింగపాలెం, కట్టుపాలెం, రామరాయుడుపాలెం, కొత్తపాలెం వ్యవసాయ కనెక్షన్లు, మెట్రికాలనీ, కొత్తపేట, యాదాద్రి కాలనీ, మెయిన్ రోడ్డు, స్టేషన్ రోడ్డు, ద్వారకానగర్, నెహ్రు నగర్, గాంధీనగర్, తులసినగర్, ఎన్టీఆర్ కాలనీ, ఫైర్ ఆఫీస్ కాలనీ, ధర్మవరం, యర్రవరం, లైన్ కొత్తూరు, సోమన్నపాలెం ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: ఆధునిక యోగంలో ప్రతి ఒక్కరు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలంటే మంచి ఆరోగ్యంగా ఉండాలని రావికమతం ఐసిడిఎస్ పివో మంగతాయారు తెలిపారు.మాదగద్రవ్యాల నిరోధిక దినోత్సవ సందర్భంగా బుధవారం వడ్డాది హై స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.మాదగద్రవ్యాల వాడకం చట్ట వ్యతిరేకం అని వాటి వినియోగం వలన వచ్చే అనర్థాలను కలిగే దుష్ప్రభావాలను చట్టరీత్యా పడే శిక్షలు అవగాహన సదస్సు నిర్వహించారు నేటి సమాజంలో యువత గంజాయి, సిగరెట్స్, ఇతర మత్తు పదార్థాలు వినియోగించడం ద్వారా ఆరోగ్యం త్వరగా పాడు చేసుకుంటున్నారని వాటికి దూరంగా ఉండటం వలన ఆరోగ్యం కాపాడుకోవచ్చని ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని విధంగావిద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించి అనంతరం మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి ర్యాలీ చేపట్టారు.